# 102 (New Syllabus)

**II**

**Total No. of Questions – 16**
**Total No. of Printed Pages - 4**

Regd. No. | | | | | | | | | | |

**Part - II**
**TELUGU, Paper – I**
**(Second Language)**

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలు వరుస క్రమంలో వ్రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగము లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం వ్రాయండి. 1 × 6 = 6

(1) తోడంబుట్టువు లందఱుం - - - - - - - - కావింపవే.

(2) కపివరసుండనైన - - - - - - - రాక్షసాధమా.

II. క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

(1) తిన్నని చూసి బోయలు ఏ విధంగా దుఃఖించారు ?

(2) వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్న పూర్వపు 'తెలుగోడి' వైభవాన్ని వివరించండి.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

(1) హాస్యం అంటే ఏమిటో తెలిపి, సోదాహరణంగా వివరించండి.

(2) స్త్రీ జనోద్ధరణకు కందుకూరి వారు చేసిన కృషిని తెలపండి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం వ్రాయండి. 2 × 4 = 8

(1) 'కుంకుడాకు' కథ సారాంశాన్ని వ్రాయండి.

(2) 'అంపకం' ఆధారంగా తండ్రీ, కూతుళ్ల అనుబంధాన్ని వివరించండి.

(3) 'రేఖ' పాత్ర ఆలోచనా విధానాన్ని విశ్లేషించండి.

(4) 'ఎచ్చరిక' పాఠ్యభాగ సారాంశాన్ని తెలియజేయండి.

V. క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. $2 \times 3 = 6$

(1) దీనికి దురవస్థ వాటిల్లె నీద్య చరిత !

(2) కూడు నీళ్ళే సుట్టంబులు దెచ్చి పెట్టెదరు.

(3) అధికారము ద్రికలంతరించె.

(4) మానవ రూపం దాల్చింది.

VI. క్రింది పద్య భాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) తిన్నడు తెలిపిన పండ్ల రకాలను పేర్కొనండి.

(2) నందీశ్వరుడు రావణుణ్ణి ఎందుకు శపించాడు?

(3) శ్మశానం లోని అభేద భావాన్ని తెలపండి.

(4) భగత్ సింగ్ గురించి వ్రాయండి.

VII. క్రింది గద్య భాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) పెద్దన గారి భార్య గురించి వ్రాయండి.

(2) కందుకూరి సంస్కరణలు పేర్కొనండి.

(3) 'కలవారి కోడలు కలికి కామాక్షి' లోని అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని తెలియజేయండి.

(4) బాల మురళి మొదటి సంగీత కచేరి గురించిన విశేషాలేవి ?

VIII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.

(పాఠ్యాంశ కవులు / రచయితలు) $2 \times 3 = 6$

(1) ధూర్జటి గురించి విశేషాలేవి ?

(2) గుఱ్ఱం జాషువా రచనలు పేర్కొనండి.

(3) వేపులపల్లి కృష్ణశాస్త్రి గురించిన విశేషాలేవి ?

(4) యార్లగడ్డ బాలగంగాధర రావు గురించిన విశేషాలేవి ?

IX. క్రింది వానిలో ఒక దానికి లేఖ వ్రాయండి. $1 \times 5 = 5$

(1) బదిలీ పత్రం (టి.సి.) గురించి విజ్ఞప్తి చేస్తూ కళాశాల ప్రధానాచార్యులు గారికి లేఖ వ్రాయండి.

(2) విద్యుత్ కోత నివారణ గురించి సంబంధిత అధికారికి లేఖ వ్రాయండి.

X. క్రింది పదాలలో నాల్గింటికి విడదీసి, సంధి పేరు, సూత్రం వ్రాయండి. $4 \times 3 = 12$

(1) రూపాతిశయం (2) అద్యనిమిషులు (3) అత్మైక

(4) బలివెట్టి (5) అవనిఁ బాలించు (6) మహోగ్ర

(7) నోరెత్తి (8) నీయనుజులు

XI. క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు తెలపండి. $4 \times 2 = 8$

(1) ధైర్యలత (2) నలుదిక్కులు (3) భక్ష్యభోజ్యములు

(4) అభాగ్యం (5) ఘనకీర్తి (6) కంఠేకాలుడు

(7) హిమాచలం (8) మహాలింగం

XII. క్రింది పదాలలో **ఐదింటికి** పద దోషాలను సవరించి సరైన రూపాలు వ్రాయండి. $1 \times 5 = 5$

(1) వున్నది (2) ఇనాయక (3) బాష (4) సివుడు (5) స్మశానం

(6) బేదం (7) ద్రుశ్యం (8) క్రుష్ణుడు (9) శబ్దం (10) దృతం

XIII. క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగు లోనికి అనువదించండి. $5 \times 1 = 5$

(1) Sardar Vallabhai Patel is the first Home Minister of India.
(2) Speak kind and sweet words.
(3) Ramayana was written by Valmiki.
(4) Honesty is the best policy.
(5) Amaravathi is the capital of Andhra Pradesh

XIV. క్రింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానమిమ్ము. $5 \times 1 = 5$

ప్రాణాలను కాపాడేందుకు లేదా పరిశోధనల నిమిత్తం ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి శరీర భాగాలను అమరుస్తారు. బ్రతికి ఉన్న వారి నుంచి కొన్ని శరీర భాగాలను తీయడం ఒక పద్ధతి. చనిపోయిన వారి నుంచి కొన్ని శరీర భాగాలను వెలికి తీసి మరొకరికి అమర్చడం మరొక పద్ధతి. అవయవ దానం ప్రక్రియ కుటుంబ సభ్యుల ఆమోదంతో పూర్తి పారదర్శకంగా జరుగుతుంది. ప్రపంచంలో తొలిసారిగా 1954 లో అవయవ దానం చేసిన దాత 'రోనాల్డ్ లీ హెరిక్'. అతి వృద్ధ అవయవ దాతగా స్కాట్లాండ్ దేశానికి చెందిన 107 సంవత్సరాల మహిళ తన కంటిలోని కార్నియాను దానం చేయడం ద్వారా చరిత్రలో నిలిచారు. అవయవ దానాన్ని వ్యాపారంగా నిర్వహించడం చట్టప్రకారం నేరం. ఆగష్టు 13వ తేదీని అవయవ దాన దినోత్సవంగా ప్రకటించి, ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రశ్నలు :

(1) ప్రపంచంలో తొలి అవయవ దాత ఎవరు ?

(2) అవయవ దానానికి ఎవరి అనుమతి తప్పని సరి ?

(3) అతి వృద్ధ అవయవ దాత ఏ దేశానికి చెందినవారు ? వారి వయస్సు ఎంత ?

(4) అవయవ దానాన్ని ఏ విధంగా నిర్వహించరాదు ?

(5) ఏ రోజును అవయవ దాన దినంగా ప్రకటించారు ?

XV. క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద / ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. (పద్య భాగం నుండి)

$5 \times 1 = 5$

(1) పాంచాలరాజ కుమార్తె ఎవరు ?

(2) కాళము అంటే అర్థమేమిటి ?

(3) ధూర్జటి రచించిన శతకం పేరేమిటి ?

(4) కుబేరుడితో మాయా యుద్ధం ఎవరు చేశారు ?

(5) పాపరాజు రాసిన యక్షగానం పేరేమిటి ?

(6) నిటాలేక్షణుడు ఎవరు ?

(7) విశాలాంధ్ర ఉద్యమానికి గొప్ప స్ఫూర్తి నిచ్చిన గేయం ఏది ?

(8) మానవ రూపం దాల్చిందేమిటి ?

XVI. క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద / ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. (గద్య భాగం నుండి)

$5 \times 1 = 5$

(1) నారదుని వీణ పేరు ఏమిటి ?

(2) రాయలవారి సాహితీ భవనం పేరు తెలపండి.

(3) కందుకూరి సతీమణి పేరు ఏమిటి ?

(4) కందుకూరి స్థాపించిన ఒక పత్రిక పేరు తెల్పండి.

(5) కలవారి కోడలు పేరేమి ?

(6) మంగళంపల్లి నటించిన చలన చిత్రం ఏది ?

(7) 'నామ విజ్ఞానం' పై ప్రత్యేక అధ్యయనం ఎవరు చేశారు ?

(8) రాయలతో చదరంగం ఆడినది ఎవరు ?